TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 175 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ మంగళవారం.20.01.2026 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

## సమ్మక్క-సారలమ్మ ప్రాకారాల ఆవిష్కరణ

వరంగల్. అమృత్ తెలంగాణ: ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారం సమ్మక్క-సారలమ్మ గద్దెలతో పాటు ప్రాకారాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఉదయం 6.57 గంటలకు మేడారం ప్రాకారానికి సీఎం మంత్రులు, తన కుటుంబ సభ్యులతో చేరుకున్నారు. వారికి ఆదివాసీ సంస్కృతి, సాంప్రదాయ వాయిద్యాలతో పాటు గుస్సాడి నృత్యంతో ఘనంగా స్వాగతం పలికారు. సమ్మక్క-సారలమ్మ గడి పూజారులు.. సీఎం, మంత్రులను గద్దెల వద్దకు ఆహ్వానించారు. తొలుత రూ.101 కోట్లతో నిర్మించిన మేడారం గద్దెలు, నూతన ప్రాకారం పునరుద్ధరణ పైలాన్‌ను సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం సీఎం, తన మనువడితోపాటు తన ఎత్తు (82 కిలోలు) బంగారాన్ని (బెల్లం) వీరవనితలకు మొక్కులుగా సమర్పించారు. సమ్మక్క గద్దెల వద్దకు చేరుకున్న సీఎం రేవంత్?రెడ్డి దంపతులకు మంత్రి సీతక్క నుదుట తిలకందిద్దారు. అనంతరం సీఎం దంపతులు సమ్మక్కకు సారెను సమర్పించారు. ఈ సందర్భంగా సమ్మక్క పూజారులు సీఎం దంపతులు, కుటుంబ సభ్యులు, మంత్రులకు కంకణాలు కట్టారు. అనంతరం సారలమ్మ గద్దె వద్దకు చేరుకొని సారెను సమర్పించి మొక్కులు సమర్పించారు. ఈ పూజా కార్యక్రమాలన్నీ ఉదయం 7.30 గంటలకు ముగిశాయి. అనంతరం 8గంటలకు హెలికాప్టర్‌లో సీఎం రేవంత్?రెడ్డి హైదరాబాద్?కు తిరుగు పయనమయ్యారు. సీఎం రేవంత్‌రెడ్డి రెండ్రోజుల పర్యటన ప్రశాంతంగా ముగియడంతో అధికార యంత్రాంగం ఊపిరిపీల్చుకుంది. ఈ పూజా కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, కొండా సురేఖ, అడ్లూరి



లక్ష్మణ్‌కుమార్, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, జి. వివేక్, జూపల్లి కృష్ణారావు, సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి పి. సుదర్శన్‌రెడ్డి, విప్ డాక్టర్ రామచందర్‌నాయక్, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ ఛైర్మెన్ సిరిసిల్ల రాజయ్య, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాంనాయక్, ఎమ్మెల్సీలు బస్వరాజ్ సారయ్య, శ్రీపాల్‌రెడ్డి, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్‌రెడ్డి, గండ్ర సత్యనారాయణరావు, నాయిని రాజేందర్‌రెడ్డి, మురళీనాయక్, తెల్లం వెంకట్రావు, కోరెం కనకయ్య, వరంగల్ మేయర్ గుండు సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

పూర్తికాని పూల అలంకరణలు

సీఎం రేవంత్‌రెడ్డి సోమవారం ఉదయం 6.30 గంటలకే గద్దెల వద్దకు చేరుకోవడంతో అధికారులు ఎంత హడావుడి చేసినా ప్రాకారం రాతి స్తంభాలకు పూల అలంకరణను సకాలంలో పూర్తి చేయలేకపోయారు. ఒకవైపు సీఎం, మంత్రులు వస్తుండగానే వెనుక వైపు రాతి స్తంభాలకు పూల దండలు కడుతున్న పరిస్థితి కనిపించింది.

## నిర్మల్ ఉత్సవాల నిర్వహణ భేష్

### రాష్ట్ర ప్రొహిబిషన్, ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి (జిల్లా ఇంచార్జి మంత్రి) జూపల్లి కృష్ణారావు







అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి నిర్మల్ జిల్లా చరిత్ర, సాంస్కృతిక వారసత్వాన్ని చాటి చెప్పే వేదికగా నిర్మల్ ఉత్సవాలు సోమవారం వైభవోపేతంగా ప్రారంభమయ్యాయి. నిర్మల్ జిల్లా చరిత్రను, సాంస్కృతిక వారసత్వాన్ని ప్రజలకు పరిచయం చేసే ఉద్దేశంతో ఈ ఉత్సవాలను నిర్వహించడం అభినందనీయమని జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సోమవారం రాత్రి నిర్వహించిన నిర్మల్ ఉత్సవాల ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మంత్రికి గుస్సాడి నృత్యాలతో ఘన స్వాగతం పలికారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్?తో కలిసి మంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్ని స్టాళ్లను సందర్శించారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, నిర్మల్ ఉత్సవాల పేరిట ఎంతో గొప్ప కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని ప్రశంసించారు. వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు, వినూత్నంగా ఏర్పాటు చేసిన సమాచారాత్మక స్టాళ్లు ఆకట్టుకుంటున్నాయని అన్నారు. ఈ ఉత్సవాల నిర్వహణలో పాల్గొన్న అధికారులకు, ప్రజలకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా జిల్లా సంస్కృతి, చరిత్ర వెలుగులోకి రావడంతో పాటు పర్యాటక ప్రాంతాలపై అవగాహన పెరిగి, పర్యాటక అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. "నిర్మల్ ఉత్సవాలు" పేరిట గొప్ప కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్‌కు, అధికారులకు అభినందనలు తెలిపారు.

నిర్మల్ జిల్లా చరిత్ర, సాంస్కృతిక వారసత్వాన్ని చాటి చెప్పేందుకే నిర్మల్ ఉత్సవాలు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, ఘనమైన చరిత్ర కలిగిన నిర్మల్ జిల్లా విశేషాలు, సంస్కృతి, సంప్రదాయాలను గుర్తు చేసుకునేందుకు ఈ ప్రత్యేకమైన నిర్మల్ ఉత్సవాలను ప్రారంభించామని తెలిపారు. ఈ ఉత్సవాల ద్వారా జిల్లా చరిత్రను భవిష్యత్ తరాలకు అందించే అవకాశం లభిస్తుందన్నారు. జిల్లా ప్రజలందరూ ఈ వేడుకల్లో పాల్గొనేలా అన్ని సౌకర్యవంతమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చెప్పారు. నేటి నుంచి ఈ నెల 23వ తేదీ వరకు ఐదు రోజుల పాటు ఉత్సవాలు నిర్వహించబడతాయని తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 11 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ఉత్సవాలు కొనసాగుతాయని, సాయంత్రం 7 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని వివరించారు. గత సంవత్సరం అధికారుల సమన్వయం, ప్రజల భాగస్వామ్యంతో ఉత్సవాలు విజయవంతమయ్యాయని, ఈ సంవత్సరం మరింత ఉత్సాహంతో రెట్టించిన కార్యక్రమాలతో విజయవంతంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ, ప్రభుత్వ సహకారంతో ఈ సంవత్సరం నిర్మల్ ఉత్సవాలను నిర్వహించుకోవడం గర్వించదగ్గ విషయమని అన్నారు. ప్రభుత్వం ఇటువంటి వినూత్న కార్యక్రమాలను ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ జానకి షర్మిల, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఏఎస్పీ సాయికిరణ్, ఆర్డీఓ రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు కేసు.. బీజేపీ పిటిషన్ పై సుప్రీం కోర్టులో కీలక పరిణామం

న్యూఢిల్లీ, అమృత్ తెలంగాణ: తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసులో సుప్రీం కోర్టులో కీలక పరిణామం చోటు చేసుకుంది. తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు సుప్రీం ధర్మాసనం మరోసారి నోటీసులు జారీ చేసింది. ఈ కేసులో రాష్ట్ర బీజేపీ సుప్రీం న్యాయస్థానాన్ని ఆశ్రయించగా.. జస్టిస్ సంజయ్ కరోల్ నేతృత్వంలోని ధర్మాసనం సోమవారం విచారణ చేపట్టింది. గతంలో పెండింగ్‌లో ఉన్న కేసుతో బీజేపీ పిటిషన్‌ను కూడా జత చేసిన ధర్మాసనం.. తదుపరి విచారణను ఫిబ్రవరి 6కు వాయిదా వేసింది. సుప్రీం కోర్టు గతంలో ఇచ్చిన ఆదేశాల ప్రకారం.. మూడు నెలల్లోపు పార్టీ మారిన ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌కు సూచించినప్పటికీ.. ఆ ఆదేశాలను అమలు చేయలేదని బీజేపీ ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలో స్పీకర్‌పై కోర్టు ధిక్కరణ చర్యలు చేపట్టాలని కోరుతూ తెలంగాణ బీజేపీ శాసనసభా పక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఇటీవల మీడియాతో మాట్లాడుతూ.. తాను ఇంకా కాంగ్రెస్‌లోనే ఉన్నానని చెప్పిన కామెంట్లనూ ఈ పిటిషన్‌లో పొందుపరిచారు. గత నవంబర్‌లోనే స్పీకర్?కు సుప్రీం కోర్టు కంటెంప్ట్ నోటీసు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు బీజేపీ పిటిషన్‌ను జతచేసి మరోసారి




నోటీసులు జారీ చేయడంతో ఈ కేసు మరింత హాట్ టాపిక్‌గా మారింది.

## 235 కోట్లతో 450 పడకల ఆసుపత్రికి భూమి పూజ చేయనున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్

### 23.5 కోట్లతో క్రిటికల్ కేర్ యూనిట్ ...3 కోట్లతో సెంట్రల్ మెడిసిన్ స్టోర్ స్థల పరిశీలన చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్





జగిత్యాల అమృత్ తెలంగాణ జనవరి 19: జిల్లా కేంద్రంలో మాతా శిశు ,మెడికల్ కాలేజీ దగ్గర 235 కోట్లతో నిర్మించనున్న నూతన ఆసుపత్రి భూమిపూజ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సభ ఏర్పాట్లకు స్టల పరిశీలన చేసి,సభను విజయవంతం చేయాలని ప్రజలను మీడియా ద్వారా కోరారు జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్.అనంతరం ప్రారంభం కానున్న క్రిటికల్ కేర్ యూనిట్ ,సెంట్రల్ మెడిసిన్ స్టోర్ ల ఎమ్మెల్యే పర్యవేక్షించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల జిల్లా పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందుబాటులోకి రానుందని అన్నారు..రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వారికి క్రిటికల్ కేర్ ఏర్పాటు తో అత్యవసర వైద్యం అందుబాటులోకి వస్తుంది.క్రిటికల్ కేర్ మరియు నూతన ఆసుపత్రితో 20 మండలాలు ఐదు మున్సిపాలిటీలకు ఉపయోగం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైద్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ జిల్లా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారంతో జిల్లా కేంద్రంలో విద్యా వైద్యానికి అత్యధిక మంజూరు. క్రిటికల్ కేర్ ప్రారంభంతోడయాలసిస్,అత్యవర ప్రసూతి శస్త్ర చికిత్సలు,3 ఆపరేషన్ థియేటర్ లు అందుబాటు లోకి వస్తాయి.జగిత్యాల నిరంతర అభివృద్ధి కోసం కృషి చేస్తా చల్గల్ వాలంటరీ క్షేత్రంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్ మినీ స్టేడియం కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు కానున్నాయి నియోజకవర్గ అభివృద్ధికి వందల కోట్లు నిధులు మంజూరు చేస్తున్న ముఖ్యమంత్రికి మంత్రులకు జగిత్యాల ప్రజలకు రక్షణ ప్రత్యేక ధన్యవాదాలు.సీనియర్ నాయకులు వారి స్తాయి దిగజారి మాట్లాడడం మానుకోవాలి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సునీల్,సూపరిండెంట్ కృష్ణ మూర్తి, ఈ ఈ విశ్వ ప్రసాద్, డి ఈ రాజారెడ్డి, ఆర్ఎంఓలుడా.శ్రీపత్ ,డా.నరేష్,డా. గీతిక,డా.స్వరూప, నాయకులు సందీప్ రావు మాజీ పాక్స్ ఛైర్మెన్, నోముల శేఖర్ రెడ్డి,మతులపురం శేఖర్,నాగుల శ్రీనివాస్,వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ మునిసిపాలిటీపై గులాబీ జెండా ఎగురవేయాలి

### పార్టీ బలంగానే ఉంది - కార్యకర్తలు బలంగా ఉండండి

### బలం కావాలంటే బోథ్ నియోజకవర్గం నుండి వందల మంది బీఆర్ఎస్ సైనికులను తీసుకొస్తా

### బీజేపీ, కాంగ్రెస్ అక్రమ పొత్తు నడుస్తుంది బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



సమావేశంలో మాట్లాడుతున్న శాసనసభ్యులు అనిల్ జాదవ్



బీఆర్ఎస్ పార్టీ ముద్రించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్లను నిర్మల్ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశానుసారం, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు నిర్మల్ పట్టణ బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలతో మునిసిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం పట్టణంలోని దివ్య గార్డెన్ లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు. ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. జాతీయ కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కేవలం అక్రమ సంబంధాలు నడుపుకోవడానికే సరిపోయాయని అన్నారు. నిర్మల్ మునిసిపాలిటిపై బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. నిర్మల్ లో బీఆర్ఎస్ పార్టీ బలంగా ఉందని ప్రజలు సైతం బీఆర్ఎస్ వైపే ఉన్నారని ప్రతిపక్షాలకు సైతం తెలుసన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి రాంకిషన్, పట్టణ అధ్యక్షులు రాము తో పాటు పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## వెలుగులోకి కర్నాటక డీజీపీ రాసలీలలు..వీడియో

హైదరాబాద్: అమృత్ తెలంగాణ: కర్ణాటక రాష్ట్ర డీజీపీ కార్యాలయంలో పోలీసు అధికారి రాసలీలలకు సంబంధించిన వీడియో ఒకటి కలకలం రేపుతోంది. డీజీపీ ఆఫీసులో సివిల్ రైట్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ డీజీపీగా డా. రామచంద్రరావు పనిచేస్తున్నారు. అయితే, రామచంద్రరావు.. ఆఫీసులో ఓ మహిళతో అసభ్యంగా ప్రవర్తించారు. సదరు మహిళ ఆఫీసులో పనిచేస్తున్న సమయంలో అసభ్యకరంగా తాకడం, ముద్దులు పెట్టుకోవడం వంటివి చేశారు. అయితే, ఇదంతా డీజీపీ ఆఫీసులో పనిచేస్తున్న కొందరు రికార్డు చేసినట్టు తెలిసింది. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అయితే ఈ అంశంపై ఆ రాష్ట్ర సీఎం సిద్ధరామయ్య సీరియస్ అయ్యారు. ఈ వీడియోలపై అధికారి వివరణ ఇవ్వాలని ఆదేశించారు. మరోవైపు.. ఈ ఘటనపై పోలీసు అధికారి రామచంద్రరావు స్పందించారు. ఆ వీడియోలో ఉన్నది తాను కాదని ఈ వీడియోని తనకు గిట్టని వ్యక్తులు మార్ఫింగ్ చేసి ఆన్‌లైన్‌లో పెట్టారని ఆరోపించారు. కాగా ప్రస్తుతం ఆరోపణలు ఎదుర్కొంటున్న రామచంద్రరావు గతంలో గోల్డ్ స్మగ్లింగ్ కేసులో అరెస్టైన రన్యారావు తండ్రి కావడం గమనార్హం.

# కేస్లాపూర్‌లో వైభవంగా ప్రారంభమైన నాగోబా జాతర

## శాస్త్రోక్తంగా మహాపూజ నిర్వహించిన మెస్త్రం వంశీయులు

జాతరను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహజన్, ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యేలు వెడ్మ బొజ్జు పటేల్, అనిల్ జాదవ్ నాగోబా దేవతకు హారతి ఇచ్చి మొక్కులు చెల్లించుకున్న ప్రముఖులు.







అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్ గ్రామంలో గిరిజనుల ఆరాధ్య దైవమైన శ్రీ నాగోబా జాతర, పుష్యమాస అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. మెస్త్రం వంశీయులు పవిత్ర గంగాజలంతో నాగోబా దేవతకు అభిషేకం చేసి, కొత్త కుండల్లో వండిన నైవేద్యాలను సమర్పించి శాస్త్రోక్తంగా మహాపూజ నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులు నాగోబా దేవతకు హారతి ఇచ్చి జాతరను అధికారికంగా ప్రారంభించారు.

**ఈ సందర్భంగా ఎంపీ గోడం నగేష్ మాట్లాడుతూ,** గిరిజన సంస్కృతి సంప్రదాయాలకు కేస్లాపూర్ నాగోబా జాతర ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందని అన్నారు. మెస్త్రం వంశీయులు వందల కిలోమీటర్లు పాదయాత్ర చేసి పవిత్ర గంగాజలంతో నాగోబాను అభిషేకించడం వారి అంకితభావానికి నిదర్శనమని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో జాతరను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. గిరిజన గూడాల్లోని ప్రతి కుటుంబంపై నాగోబా దేవత ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు.

**ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ,** నాగోబా జాతర కేవలం ఒక ఉత్సవం మాత్రమే కాకుండా గిరిజనుల ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఈ నెల 22న జరగనున్న 'దర్బార్' కార్యక్రమంలో గిరిజనుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తానని తెలిపారు. పూర్వీకుల నుంచి వస్తున్న సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.

**బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ,** తెలంగాణలో రెండో అతిపెద్ద జాతరగా పేరుగాంచిన నాగోబా జాతరకు ఇతర రాష్ట్రాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తారని తెలిపారు. భక్తులకు అవసరమైన అన్ని మౌలిక వసతులు దేవాలయ పరిసరాల్లో ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

**జిల్లా కలెక్టర్ రాజార్షి షా మాట్లాడుతూ,** గిరిజనుల ఆచార వ్యవహారాలకు నాగోబా జాతర ఒక ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. భక్తుల సౌకర్యార్థం తాగునీరు, రవాణా, పారిశుధ్యం, వైద్య శిబిరాల ఏర్పాటులో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. గత సంవత్సరం దర్బార్?లో స్వీకరించిన అర్జీల పరిష్కారానికి ఇప్పటికే చర్యలు చేపట్టామని, ఈ నెల 22న నిర్వహించనున్న దర్బార్ కార్యక్రమానికి పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. భక్తులందరూ ప్రశాంత వాతావరణంలో జాతరను జరుపుకోవాలని కోరారు.

**జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ మాట్లాడుతూ,** జాతర సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణ కోసం భారీ బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. సీసీ కెమెరాల నిఘాతో పాటు ట్రాఫిక్ నియంత్రణ, ప్రత్యేక పార్కింగ్ ఏర్పాట్లు చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నామని వివరించారు.

అంతకుముందు మెస్త్రం వంశీయులు జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులను శాలువాలతో సత్కరించి నాగోబా దేవత చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పీవో యువరాజ్ మర్మాట్, వివిధ శాఖల అధికారులు, మెస్త్రం వంశీయుల పీఠాధిపతులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సీఎం కప్ --2025 పోటీలను ప్రతి ఒక్కరు భాగస్వాములై విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పిలుపునిచ్చారు.





సమావేశంలో హాజరైన జిల్లా అధికారులు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి

సీఎం కప్ --2025 పోటీలను ప్రతి ఒక్కరు భాగస్వాములై విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెండవ విడత "ముఖ్యమంత్రి కప్ - 2025" నిర్వహణపై ఆయన జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు క్రీడాకారులను ప్రోత్సహించేందుకు చేపట్టిన సీఎం కప్--2025 పోటీలను అధికారులు సమన్వయం చేసుకొని విజయవంతం చేయాలన్నారు. ఈ పోటీలలో ప్రతి ఒక్కరు భాగస్వాములు అయ్యేందుకు విస్తృత ప్రచారం కల్పించాలన్నారు.

గ్రామ పంచాయతీ స్థాయి: జనవరి 17 నుండి 22, 2026 వరకు

మండల స్థాయి: జనవరి 28 నుండి 31, 2026 వరకు.

అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి: ఫిబ్రవరి 3 నుండి 7, 2026 వరకు.

జిల్లా స్థాయి: ఫిబ్రవరి 10 నుండి 14, 2026 వరకు.

రాష్ట్ర స్థాయి: ఫిబ్రవరి 19 నుండి 26, 2026 వరకు 44 రకాల వివిధ క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గల వారు సంబంధిత https://satg.telangana.gov.in/cmcup/ ఆన్లైన్ పోర్టల్ లో నమోదు చేసుకోవాలన్నారు. అర్హులైన క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.

అనంతరం సీఎం కప్-- 2025 సంబంధించిన పోస్టర్ ను కలెక్టర్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, జిల్లా క్రీడాల అభివృద్ధి అధికారి శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి మనోహర్, ఎల్డియం ఉత్పల్ కుమార్, ఒలంపిక్ క్రీడా అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, వివిధ క్రీడల కోచ్?లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను తక్షణం పరిష్కరించాలి. జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ప్రజల నుంచి ఆర్జీలను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించే ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల అర్జీలను స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజావాణి ద్వారా వచ్చే ప్రతి దరఖాస్తు ప్రజల సమస్యలకు ప్రతిబింబమని, వాటిని నిర్లక్ష్యం చేయకుండా శాఖల వారీగా సమీక్షించి, నిర్ణీత గడువులో పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, సామాజిక భద్రతా పెన్షన్లు, ఉపాధి హామీ పనులు, భూభారతి సమస్యలు తదితర అంశాలకు సంబంధించి మొత్తం 98 అర్జీలు అందినట్లు తెలిపారు. ఆయా అర్జీలను సంబంధిత శాఖలకు వెంటనే పంపించి, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు న్యాయం చేయడమే లక్ష్యంగా పనిచేయాలని, సమస్యల పరిష్కారంలో జాప్యం జరగకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. అనంతరం మున్సిపల్ ఎన్నికల నిర్వహణ సన్నద్ధతపై సంబంధిత నోడల్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎన్నికల ఏర్పాట్లు, సిబ్బంది కేటాయింపు, లాజిస్టిక్స్ అంశాలపై పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల విధులకు గర్భిణీలు, బాలింతలు, దివ్యాంగులు, అలాగే వచ్చే మార్చి నెలాఖరు నాటికి పదవీ విరమణ పొందనున్న ఉద్యోగులకు మినహాయింపు ఇవ్వాలని సూచించారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఖర్చుల వివరాల కోసం ప్రత్యేక బ్యాంకు ఖాతాలు తెరవాల్సిందిగా, అందుకు బ్యాంకు అధికారులు సహకారం అందించాలని ఆదేశించారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద లాజిస్టిక్స్, మౌలిక వసతుల పర్యవేక్షణకు ఒక్కో లొకేషన్?కు ఒక "ఇంచార్జ్ ఆఫీసర్"ను నియమించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికలకు అవసరమైన వాహనాలు, బ్యాలెట్ బాక్సులు, ఇతర ఎన్నికల సామాగ్రిని సంబంధిత నోడల్ అధికారులు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఎన్నికల సిబ్బందికి శిక్షణ ఇచ్చేందుకు మాస్టర్ ట్రైనర్లు సిద్ధంగా ఉండాలని, ఫిర్యాదుల పరిష్కారం, ఎన్నికల వ్యయ పర్యవేక్షణ కోసం ప్రత్యేక నోడల్ అధికారులను నియమించినట్లు తెలిపారు. అనంతరం మైనారిటీ సంక్షేమ శాఖ విద్యాలయాల్లో అడ్మిషన్లు, ఎస్సీ స్టడీ సర్కిల్ ద్వారా పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణకు సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, జడ్పీ సీఈఓ, డీఆర్డీఓ రవీందర్, మైనారిటీ సంక్షేమ అధికారి కలీం, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి సునీత, ఈడీ -- ఎస్సీ కార్పొరేషన్ మనోహర్, డైరెక్టర్ రమేష్?తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ పరిపాలనలో సర్పంచుల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు.





సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి గ్రామీణ పరిపాలనలో సర్పంచుల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. సోమవారం జిల్లా పంచాయతీ రాజ్ వనరుల కేంద్రం సమావేశ మందిరంలో జిల్లాలోని నూతనంగా ఎన్నికైన సర్పంచులకు నిర్వహించిన ప్రత్యేక శిక్షణా తరగతుల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ పరిపాలనలో సర్పంచుల పాత్ర కీలకమని, గ్రామాభివృద్ధిలో వారిని బలోపేతం, భాగస్వామ్యం చేయడానికి ఈ శిక్షణ ఉపయోగపడుతుందన్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ఆదేశాల మేరకు నూతన సర్పంచులకు నేటి నుండి ఫిబ్రవరి 27, 2026 వరకు విడతల జరగనున్న ఈ శిక్షణలో సర్పంచుల అధికారాలు, బాధ్యతలు, విధులపై పూర్తి అవగాహన కల్పించడం తో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధుల వినియోగం పై వివరించడం జరుగుతుందని అన్నారు. గ్రామ ప్రణాళికలో బాగంగా పారిశుధ్యం, త్రాగునీరు, వీధి దీపాలు, మౌలిక వసతుల కల్పనలో తీసుకోవాల్సిన చర్యలు, రికార్డులను, ఆడిటింగ్ నిర్వహణ, సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు చేర్చడంలో సర్పంచుల పాత్ర, ఇతర అంశాలపై వివరంగా తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. సర్పంచులు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకొని, తమ గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని కోరారు. అనంతరం నూతన సర్పంచ్ లు కలెక్టర్ ను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి రమేష్, డిఆర్డీఓ రవీందర్, డీఎల్పిఓ ఫణిందర్, ఎంపీడీవో రమేష్, సర్పంచ్ లు, తదితరులు పాల్గొన్నారు.

# వడ్డీ లేని రుణాల పంపిణీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలి

## రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి మల్లు బట్టి విక్రమార్క








అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలకు ప్రత్యేక పథకాల ద్వారా చేయూత అందిస్తున్నదని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి మల్లు బట్టి విక్రమార్క అన్నారు. ఈ క్రమంలో వడ్డీ లేని రుణాల పథకం కింద పట్టణ మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు రుణాల పంపిణీతో పాటు ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సోమవారం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క), ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్?లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, మెప్మా అధికారులు, బ్యాంకు అధికారులతో వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరల పంపిణీ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ పట్టణ మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు, అర్హులైన సంఘ సభ్యులకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టి నిర్దిష్ట కాలవ్యవధిలో పూర్తి చేయాలని తెలిపారు. మహిళా సంఘాలలో సభ్యులు కాని అర్హులైన వారిని రేషన్ కార్డు ఆధారంగా గుర్తించాలని, పంపిణీ కార్యక్రమంలో ఎలాంటి రద్దీ ఏర్పడకుండా సక్రమ ఏర్పాట్లు చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ రాజార్షి షా మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు పట్టణ స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులకు వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టి, అన్ని శాఖల అధికారుల సమన్వయంతో త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, డిఆర్డివో రవీందర్, మున్సిపల్ కమిషనర్ రాజు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ మున్సిపాలిటీలో 1049 మహిళా సంఘాలకు రూ. 4.25 కోట్ల వడ్డీ లేని రుణాలు: జిల్లా కలెక్టర్





సమావేశంలో మాట్లాడుతున్న అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా



డ్వాక్రా మహిళలకు చెక్కును అందజేస్తున్న జిల్లా కలెక్టర్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి మహిళల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం అని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా వడ్డీ లేని రుణాలు, చీరల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణ ప్రాంతాల్లోని మహిళా సంఘాలు ఆర్థికంగా బలపడాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని మొత్తం 1049 సంఘాలకు గాను రూ. 4,25,70,880/- విలువైన వడ్డీ లేని రుణాలను మంజూరు చేయడం జరిగిందని, ఈ నిధులు డీబీటీ పద్ధతి ద్వారా నేరుగా సంఘాల బ్యాంకు ఖాతాల్లో జమ అవుతాయని అన్నారు. మహిళలు కట్టిన వడ్డీ భారాన్ని ప్రభుత్వమే భరిస్తూ తిరిగి చెల్లిస్తోందని తెలిపారు. ఈ డబ్బును కుటుంబ అవసరాలు, పిల్లల చదువులు, ఆరోగ్యం లేదా వ్యాపార విస్తరణకు వినియోగించుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. పట్టణంలో సుమారు 11,000 మంది మహిళలకు (దాదాపు 30% కుటుంబాలకు) దీని ద్వారా లబ్ధి చేకూరుతోందని అన్నారు. మహిళలు ఇప్పటికే ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, విజయ డెయిరీ పార్లర్లు, స్కూల్ యూనిఫామ్ కుట్టు పని, పెట్రోల్ బంకుల నిర్వహణలో రాణిస్తున్నారని, అలాగే ఆన్?లైన్ మార్కెటింగ్ ద్వారా ఉత్పత్తులను విక్రయించేలా ప్రోత్సహిస్తున్నామన్నారు. అనంతరం మున్సిపాలిటీ పరిధిలోని పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో 1049 మహిళా స్వయం సహాయక సంఘాలకు రూ. 4 కోట్ల 25 లక్షల 70 వేల 880 రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కును కలెక్టర్, అదనపు కలెక్టర్, గ్రంథాలయ చైర్మన్ అందజేశారు. అనంతరం ఇందిరా మహిళా శక్తి చీరలను మహిళలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలా దేవి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నర్సయ్య, మున్సిపల్ కమిషనర్ రాజు, డి.ఎం.సి మెప్మా శ్రీనివాస్, టి.ఎం.సి మెప్మా భాగ్యలక్ష్మి, సిబ్బంది, ఆర్.పి.లు, మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# కేస్లాపూర్ నాగోబాను దర్శించుకున్న జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు

## గిరిజన సంస్కృతికి నాగోబా జాతర ప్రతీక.
## గిరిజనుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది.





ఆలయాన్ని దర్శించుకున్న మంత్రి జూపల్లి కృష్ణారావు దృశ్యం

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు సోమవారం సాయంత్రం ఇంద్రవెల్లి మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కేస్లాపూర్ నాగోబా దేవాలయాన్ని సందర్శించారు. ఆలయానికి చేరుకున్న మంత్రికి ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, జిల్లా కలెక్టర్ రాజార్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్, పి ఓ యువరాజ్ మర్మట్, ఆలయ పూజారులు, మెస్రం వంశీయులు సాంప్రదాయబద్ధంగా ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన నాగోబా దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గిరిజనుల ఆచార వ్యవహారాలకు, వారి విశిష్ట సంస్కృతికి నాగోబా జాతర ఒక నిదర్శనమని కొనియాడారు. దేశంలోని నలుమూలల నుండి లక్షలాది మంది భక్తులు తరలివచ్చే ఈ జాతర, రాష్ట్రంలోనే అత్యంత ప్రముఖ పుణ్యక్షేత్రాలలో ఒకటిగా గుర్తింపు పొందిందని ఆయన పేర్కొన్నారు. భక్తుల సౌకర్యార్థం విస్తృత ఏర్పాట్లు జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అన్ని రకాల వసతులను కల్పించిందని మంత్రి తెలిపారు. తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ సరఫరా, రవాణా సౌకర్యాల విషయంలో అధికారులు సమన్వయంతో పనిచేశారని ఆయన వెల్లడించారు. గిరిజనుల సంక్షేమానికి ప్రాధాన్యత గిరిజన ప్రాంతాల్లోని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తానని, వారి అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని మంత్రి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. అనంతరం మంత్రికి శాలువాతో కలెక్టర్, ఎస్పీ



జిల్లా ఇంచార్జ్ మంత్రిజూపల్లి కృష్ణారావు కు ఫోటోను అందజేస్తున్న జిల్లా కలెక్టర్ ఎస్పీ

సత్కరించి నాగోబా చిత్రపటాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, మెస్రం వంశీయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి 20 లక్షల మంజూరు



తిమ్మాపూర్ నూతన గ్రామపంచాయతీ నిధుల మంజూరి ప్రొసీడింగ్ కాపీని అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి

నిర్మల్ జిల్లా నర్సాపూర్.జి జనవరి 19 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండలంలోని తిమ్మాపూర్ నూతన గ్రామపంచాయతీ భవనా నిర్మాణానికి 20 లక్షల రూపాయల నిధుల మంజూరు ప్రొసీడింగ్ కాపిని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భూమయ్య,కు అందజేసిన మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి, ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తూ గ్రామాల్లో వెలుగును నింపే విధంగా ప్రతి గ్రామంలో నూతన గ్రామ పంచాయతీలను ప్రజల ప్రక్షణ వారు అండగా నిలుస్తూ ప్రజలకు సౌకర్యార్థం ఉండే విధంగా

# నూతన సర్పంచ్‌లు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలి:..జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్...



సమావేశంలో మాట్లాడుతున్న నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



సమావేశానికి హాజరైన నూతన సర్పంచులు

నిర్మల్ జిల్లా జనవరి 19 అమృత్ తెలంగాణ కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. సోమవారం బాసర ఐఐఐటీ సమావేశ హాల్లో నూతనంగా ఎన్నికైన భైంసా, లోకేశ్వరం మండలాల సర్పంచ్‌లకు నిర్వహించిన శిక్షణ శిబిరానికి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రామాభివృద్ధిలో సర్పంచ్ పదవి అత్యంత కీలకమైనదని పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు పంచాయతీరాజ్ చట్టం, సర్పంచ్ విధులు, బాధ్యతలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా సర్పంచ్‌లు కృషి చేయాలని తెలిపారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం, ప్రభుత్వ పథకాల సమర్థవంతమైన అమలు, మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. సర్పంచ్‌లు నిత్యం గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ, స్థానిక సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. అధికారులతో సమన్వయంతో పనిచేస్తూ ప్రజల సమస్యలు సకాలంలో పరిష్కరించేలా చూడాలని సూచించారు. సర్పంచ్‌లకు అవసరమైన సంపూర్ణ సహకారం జిల్లా యంత్రాంగం నుంచి అందిస్తామని, ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. శిక్షణ తరగతుల్లో అధికారులు తెలియజేసే అంశాలను శ్రద్ధగా విని, తమ విధులపై మరింత అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పలువురు సర్పంచ్?లను వారి విధులు, బాధ్యతలపై ప్రశ్నలు అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, శిక్షణ తరగతుల రాష్ట్ర పరిశీలకులు శ్రీనివాస్, డిపిఓ శ్రీనివాస్, తహసిల్దార్ పవన్ చంద్ర, ఎంపీఓ తిరుపతి రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అష్ట గ్రామంలో ఉపాధి హామీ, నర్సరీ పనుల ప్రారంభం

నిర్మల్ జిల్లా ముధోల్ జనవరి 19 అమృత్ తెలంగాణ ముధోల్ మండలం అష్ట గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన వివిధ అభివృద్ధి పనులతో పాటు నర్సరీ పనులను సర్పంచ్ రావుల లావణ్య శ్రీనివాస్ ఘనంగా ప్రారంభించారు. గ్రామీణ ఉపాధి అవకాశాలు పెంపొందించడం, పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామాభివృద్ధి లక్ష్యంగా ఈ పనులు చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ రావుల లావణ్య శ్రీనివాస్ మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామంలో అర్హులైన వారికి పని కల్పించడంతో పాటు గ్రామానికి అవసరమైన అభివృద్ధి పనులను దశలవారీగా చేపడుతున్నామని తెలిపారు. అలాగే గ్రామంలో అవసరమైన మొక్కలను స్థానికంగానే పెంచే ఉద్దేశంతో నర్సరీ ఏర్పాటు చేయడం వల్ల హరితాభివృద్ధికి బలమైన పునాది పడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సురుగుల సావిత్ర కోటయ్య, పంచాయతీ సెక్రటరీ గంగాధర్, ఫీల్డ్ అసిస్టెంట్ రాజేశ్వర్, గ్రామ పెద్దలు, కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# వసంత పంచమి వేడుకలకు తగు ఏర్పాట్లు పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



బాసర సరస్వతి దేవిని దర్శించుకున్న నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ దృశ్యం



సమావేశంలో మాట్లాడుతున్న నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



హాజరైన అధికారులు

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి బాసరలో ఈనెల 23వ తేదీన నిర్వహించే వసంత పంచమి వేడుకలకు తగు ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బాసరలో వసంత పంచమి వేడుకలకు సంబంధించి ఏర్పాట్లపై ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ తో కలిసి అధికారులతో, బాసరలోని ఆలయ కార్యనిర్వాహక అధికారి కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వసంత పంచమి ఏర్పాట్ల వివరాలను శాఖల వారి అధికారులను అడిగి తెలుసుకున్నారు. వసంత పంచమి పండుగను పురస్కరించుకొని, బాసరకు వచ్చే భక్తులను సంఖ్యను ముందుగా అంచనా వేస్తూ ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. ఆలయాన్ని అందమైన పూలు, లైటింగ్ తో ముస్తాబు చేయాలని తెలిపారు. భక్తుల రద్దీని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ దర్శనానికి అనుమతించాలన్నారు. క్యూలైన్లలో చిన్నపిల్లలు, పాలు, పండ్లను అందించాలన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బంది కలగకుండా త్రాగునీరు, బయోటాయిలెట్ లను ఏర్పాటు చేయాలన్నారు. దేవాలయం, గోదావరి పుష్కర ఘాట్ లలో నిరంతరం పారిశుద్ధ్య కార్యక్రమాలను కొనసాగిస్తూ పరిశుభ్రతను పాటించాలన్నారు. ఎక్కువ సంఖ్యలో చెత్తబుట్టలను ఏర్పాటు చేయాలని తెలిపారు. భక్తులకు సరిపడినంత ప్రసాదాన్ని అందుబాటులో ఉంచాలని తెలిపారు. శిశు వులకు పాలిచ్చేందుకు వీలుగా బేబీ ఫీడింగ్ గదులను ఏర్పాటు చేయాలన్నారు. ఆలయ పరిసరాలన్నీ సీసీ కెమెరాలు పర్యవేక్షణలో ఉంచాలన్నారు. అంబులెన్స్, అగ్నిమాపక యంత్రాలని అందుబాటులో ఉంచి ఎటువంటి అవాంఛనీయ ఘటనలు ఏర్పడకుండా జాగ్రత్త వహించాలన్నారు. వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి, వైద్యులను, అత్యవసర మందుల్ని అందుబాటులో ఉంచాలన్నారు. హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలని తెలిపారు. పుష్కర ఘాట్, రైల్వే స్టేషన్, బస్టాండ్ ల నుండి భక్తులు ఆలయానికి సులువుగా చేరుకునే విధంగా రోడ్డు మార్గాన్ని తెలిపే విధంగా బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. ఆయా ప్రధాన ప్రాంతాల నుంచి భక్తుల రద్దీ మేరకు సరిపడినన్ని బస్సులు నడపాలన్నారు. ఆలయంలో ప్రవేశం, నిష్క్రమణ, త్రాగునీరు, మరుగుదొడ్ల వివరాలు తెలిపే విధంగా సూచన బోర్డులను ఏర్పాటు చేయాలని తెలిపారు. పార్కింగ్, ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసు శాఖ సమన్వయంతో పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. గోదావరి ఘాట్ ప్రాంత ప్రదేశంలో నిరంతర పారిశుద్ధ్యన్ని కొనసాగించాలన్నారు. ఎప్పటికప్పుడు బ్లీచింగ్ పౌడర్ ను చల్లాలని సూచించారు. గోదావరి నదిలో స్నానమాచరించిన స్త్రీ, పురుష భక్తులకు వేరువేరుగా దుస్తులు మార్చుకునేందుకు వీలుగా గదులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. గోదావరి నది వద్ద గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని తెలిపారు.

భక్తులకు ఏమాత్రం ఇబ్బందులు కలగకూడదు: ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్.

ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మాట్లాడుతూ, వసంత పంచమి పర్వదినం రోజున, సరస్వతి అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భక్తులకు ఎక్కడ కూడా ఏమాత్రం అసౌకర్యం కలగకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. భక్తుల రద్దీని అంచనా వేస్తూ తగ్గట్లుగా ఏర్పాట్లను పూర్తి చేయాలని తెలిపారు. అక్షరాభ్యాస కార్యక్రమాలకు ఇబ్బందులు కలగకుండా తగినంత మంది పురోహితులను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. అనంతరం బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవి అమ్మవారిని కలెక్టర్ దర్శించుకున్నారు. ఆలయ పూజారులు కలెక్టర్ కు స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సమావేశంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, దేవాలయ ఏఈవో సుదర్శన్ గౌడ్, సర్పంచ్ వెంకటేష్ గౌడ్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కొండాపూర్‌లోని బాలసాయిబాబా ట్రస్ట్ భూములు మావే

హైదరాబాద్ అమృత్ తెలంగాణ: కర్నూలు జిల్లాలోని శ్రీ బాలసాయిబాబా సెంట్రల్ ట్రస్ట్‌కు కొండాపూర్‌లోని రూ.4 వేల కోట్లకుపైగా విలువైన 42 ఎకరాలపై తెలంగాణ ప్రభుత్వానికి ఏ విధమైన అధికారం లేదని ఏపీ ప్రభుత్వం తెలంగాణ హైకోర్టులో కౌంటర్ పిటిషన్ దాఖలు చేసింది. ఏపీ ప్రభుత్వ పరిధిలో బాలసాయిబాబా ట్రస్ట్ ఉందని చెప్పింది. ట్రస్ట్‌కు చెందిన భూములను ప్రయివేటు సంస్థ అయిన భూపతి ఎస్టేట్స్‌కు తెలంగాణ ప్రభుత్వం అప్పగించడం చెల్లదని పేర్కొంది. ఈ అధికారం తెలంగాణ రాష్ట్రానికి లేదని తెలిపింది. ట్రస్ట్‌కు చెందిన 42 ఎకరాలను భూపతి ఎస్టేట్స్‌కు అప్పగించడాన్ని సవాలు చేస్తూ 2024లో దాఖలైన పిల్‌లో ఏపీ దేవాదాయశాఖ కమిషనర్ కౌంటరు దాఖలు చేశారు. ఈ ప్రజాహిత వ్యాజ్యాన్ని హైకోర్టు చీఫ్ జస్టిస్ ఆధ్వర్యంలోని డివిజన్ బెంచ్ విచారిస్తోంది.

ఫిబ్రవరి 2న ముగ్గురు ఐఏఎస్‌లు వ్యక్తిగతంగా హాజరై వివరణివ్వాలి : హైకోర్టు ఉత్తర్వులు జారీ

వనపర్తిలో శంకర సముద్రం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కాలువ నిర్మాణం కోసం 2013లో సేకరించిన భూమికి పరిహారంలో 50 శాతం డిపాజిట్ చేయాలన్న గత ఆదేశాలు అమలు చేయకపోవడంపై ముగ్గురు ఐఏఎస్ అధికారులకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఫిబ్రవరి 2న జరిగే విచారణకు వ్యక్తిగతంగా హాజరై వివరణ ఇవ్వాలని సోమవారం ఉత్తర్వులు జారీచేసింది. నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా, ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్ సుల్తానియా, సీసీఎల్ఏ లోకేశ్ కుమార్‌లకు కోర్టు ధిక్కరణ నోటీసులు జారీ చేసింది. వనపర్తి కోర్టు నిర్ణయించిన పరిహార ఉత్తర్వులను రద్దు చేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్లపై హైకోర్టు గతంలో మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. కింది కోర్టు నిర్ణయించిన పరిహారంలో సగభాగం చెల్లించాలన్న ఉత్తర్వులు అమలు చేయకపోవడంతో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రావణ కుమార్ వీరిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.జస్టిస్ ఘోష్ కమిటీ నివేదిక ఆధారంగా చర్యలొద్దు గత మధ్యంతర ఉత్తర్వులు పొడిగింపుకాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల కట్టడాల్లో అక్రమాలపై జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకోవద్దంటూ గతంలో జారీ చేసిన ఉత్తర్వులను హైకోర్టు సోమవారం మరోసారి పొడిగించింది.

# వడ్డీ లేని రుణాల పంపిణీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలి
## రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి మల్లు బట్టి విక్రమార్క





వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి మహిళల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలకు ప్రత్యేక పథకాల ద్వారా తోడ్పాటు అందిస్తున్నదని, ఈ క్రమంలో వడ్డీ లేని రుణాల పథకంలో భాగంగా పట్టణ మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు రుణాలు, ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక--ప్రణాళికా శాఖ మంత్రి మల్లు బట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. సోమవారం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క), ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్?లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, మెప్మా అధికారులు, బ్యాంకు అధికారులతో వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరల పంపిణీ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, పట్టణ మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు, అర్హులైన స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టి నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని సూచించారు. మహిళా సంఘాల్లో సభ్యులుగా లేని అర్హులైన వారిని రేషన్ కార్డుల ఆధారంగా గుర్తించాలని,

పంపిణీ కార్యక్రమంలో రద్దీ లేకుండా సక్రమ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు పట్టణ స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులకు వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టి, సంబంధిత అధికారుల

సమన్వయంతో త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్?లో భైంసా సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా మున్సిపాలిటీలలో మెప్మా మహిళలకు వడ్డీ లేని రుణాల చెక్కుల పంపిణీ.



చెక్కులను అందజేస్తున్న ముధోల్ శాసనసభ్యులు రామారావు పటేల్


చెక్కులను అందజేస్తున్న ఖానాపూర్ శాసనసభ్యులు బొజ్జు పటేల్

అమృత తెలంగాణ నిర్మల్ ప్రతినిధి– సోమవారం, నిర్మల్ మున్సిపాలిటీ పరిధిలో మెప్మా ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలలో భాగంగా, మహిళా సంఘాలకు మంజూరైన 2 కోట్ల 72 లక్షల 16 వేల 714 రూపాయల విలువైన వడ్డీ లేని రుణాల చెక్కులను, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, నిర్మల్ శాసన సభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డితో కలిసి లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, స్వయం సహాయక సంఘాల మహిళలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు. బైంసా మున్సిపాలిటీ పరిధిలోని మెప్మా మహిళా సంఘాలకు మంజూరైన 92 లక్షల 62 వేల 329 రూపాయల విలువైన వడ్డీ లేని రుణాల చెక్కులను బైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ లు కలిసి లబ్ధిదారులకు అందించారు. ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ షిండే ఆనంద్ రావు పటేల్, అధికారులు మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. ఖానాపూర్ మున్సిపాలిటీ పరిధిలో మెప్మా మహిళా సంఘాలకు మంజూరైన 13 లక్షల 22 వేల 827 రూపాయల విలువ గల వడ్డీ లేని రుణాల చెక్కులను ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, మహిళలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్, మహిళా సంఘాల సభ్యులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నువ్వు ఏ పార్టీలో ఉన్నావో నీకే తెలియదు..

**బీ ఫామ్ ఇవ్వడానికి ఎమ్మెల్యే ఎవరు!?**
**పార్టీ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటే సహించేది లేదు..**
**మాజీ మంత్రి వర్యులు జీవన్ రెడ్డి మండిపాటు.**




జగిత్యాల అమృత్ తెలంగాణ జనవరి 19:పట్టణంలోని ఎల్ ఎల్ గార్డెన్ లో కాంగ్రెసు పార్టీ అభిమానులు, మిత్రుల కలయిక సమావేశం అనంతరం విలేకరుల సమావేశంలో మాజీమంత్రివర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడారు.రాజ్యాంగ నిబంధనలు.. నైతిక విలువల గురించి ఏ పార్టీలో ఉన్న డో తెలియని వ్యక్తి మాట్లాడటం ఆశ్చర్యంగా ఉంది అన్నారు.అభివృద్ధి కోసం పెద్దలను కలవడం ప్రజాస్వామ్యం ఇచ్చిన హక్కు.ప్రభుత్వం కార్యక్రమాలు. మద్దతు ఇవ్వడంపై స్వాగతిస్తున్నం. మంచి పనులు చేసినప్పుడు ప్రతి పక్షాలు స్వాగతించడం పరిపాటి సి ఎం రేవంత్ రెడ్డి గత సంక్షేమ పథకాలు కొనసాగిస్తూ ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గృహ విద్యుత్, 500 లకే సిలిండర్ పథకాలను, సన్న బియ్యం వంటి పథకాలు అమలు చేస్తున్నారు.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి ప్రధాన మంత్రిని, కేంద్ర మంత్రులను కలిసి, మంజూరుకు కృషి చేస్తుండడం బాధ్యత రెండు ఏర్పోర్టు ఏర్పాటు చేయాలనీ కేంద్ర మంత్రిని కలిశారు.2014 లో ముఖ్యమంత్రి కేసీఆర్ ను జగిత్యాల ఎమ్మెల్యేగా నేను బోర్నపల్లి వంతెన కోసం కేసీఆర్ కు విజ్ఞప్తి చేయగా, సానుకూలంగా స్పందించి, నిధులు మంజూరు చేసారు.అభివృద్ధి కోసం ముఖ్యమంత్రినికలవడం..ప్రభుత్వంతో కలిసి పని చేయటాన్ని ఎవరు విబేధించటం లేదు కాంగ్రెస్ పార్టీ అంతర్గత వ్యవహారాల్లో నీ జోక్యం ఏమిటి అని ఎమ్మెల్యేను నిలదీశారు ఉమ్మడి కరీంనగర్ లో 14 పంచాయతీ సమితి అధ్యక్షుల్లో 13 మంది కాంగ్రెసులో కలిస్తే, నేను మాత్రమే కలవలేదు.జగిత్యాల శాసన సభ్యుడిగా.. జగిత్యాల ప్రాంత అభివృద్ధి కి జగిత్యాలలో బస్ డిపో ఏర్పాటుచేసిన విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేసిన అని గుర్తు చేశారుప్రజా పాలన సంక్షేమ పథకాలకు. మద్దతు ఇస్తే స్వాగతిస్తాం .మున్సిపల్ ఎలక్షన్ లో యాభై సీట్లు గెలుస్తాం అని అన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు బహుమతుల ప్రధానోత్సవం.

**గ్రామస్తులే చందాలు వేసుకుని అభివృద్ధి చేసుకున్న క్రీడమైదానం.**
**అభినందించిన కల్వకుంట్ల సంజయ్...**







కోరుట్ల రూరల్ అమృత్ తెలంగాణ జనవరి 19: కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామంలో పండగ సందర్భంగా జరిగిన క్రికెట్ పోటీల విజేతలకు బహుమతుల ప్రధానోత్సవానికి ఎంఎల్ఏ కల్వకుంట్ల సంజయ్ హాజరయ్యారు ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ యువత గెలుపు ఓటములు సమానంగా తీసుకుంటూ క్రీడా స్ఫూర్తిని నిలబెట్టాలని , చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ, మంచి లక్షణాలు అలవర్చుకుని ఆదర్శంగా నిలవాలని , కుల మత బేధాలు లేకుండా ఆడే ఆటలు వల్ల మానసికంగాఎదుగుతారని,ముఖ్యంగా ప్రతి విషయానికి ప్రభుత్వం మీద ఆధారపడకుండా గ్రామస్తులు ,యువత చందాలు వేసుకుని క్రీడా మైదానాన్ని అభివృద్ధి చేసుకోవడం ఇలాంటి సామూహిక ప్రయత్నాలు ద్వారా గ్రామాలు బాగుపడతాయని ఇది నిజంగా అభినందనీయమని మాట్లాడారు .ఈ కార్యక్రమంలో క్రీడాకారులు ,కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు

# స్వంత నిధులతో తరగతి గదుల నిర్మాణం.

# విద్యాభివృద్ధి కోసం ముందుకు రావడం గొప్ప విషయం.



కోరుట్ల అమృత్ తెలంగాణ జనవరి 19: విద్యాభివృద్ధి కోసం ముందుకు వచ్చి పాఠశాలలో అదనపు గదుల నిర్మాణం చేపట్టడం అభినందనీయమని బీజేపీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు, బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు చిట్నేని అన్నారు. సోమవారం కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామంలో నిమిషకవి నవీన్ –దివ్య, గోనె సురేందర్ మేఘనలు శిశుమందిర్ లో రెండు అదనపు తరగతి గదుల కోసం సొంత నిధులు వెచ్చించి నిర్మాణం చేపట్టగా ప్రారంభోత్సవ కార్యక్రమానికి బీజేపీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు, బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు చిట్నేని ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని అదనపు తరగతి గదుల నిర్మాణం చేపట్టడం ఎంతో గొప్ప విషయం అన్నారు. ప్రతి ఒక్కరు నిమిషకవి నవీన్ –దివ్య, గోనె సురేందర్ -- మేఘనలను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా నిమిషకవి నవీన్ –దివ్య, గోనె సురేందర్ -- మేఘనలను ఘనంగాసన్మానించారు. అదేవిధంగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు, బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు చిట్నేనిలను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అయిలాపూర్ గ్రామ ఉపసర్పంచ్ వనపర్తి సౌమ్య క్రాంతి, విద్య పీఠం కరీంనగర్ ఇంచార్జి కాటం రవీందర్, జిల్లా కార్యదర్శి బండారి కమలాకర్, జిల్లా అధ్యక్షుడు డాక్టర్ వేముల ప్రభాకర్, మాజీ కౌన్సిలర్ ఇందూరి సత్యం, కోరుట్ల అధ్యక్షుడు వేముల రవి కిరణ్, స్థానిక నాయకులు రమేష్, మురళి రాములు, గోపి,రాజు,సురేష్,సుదర్శన్, తుకారం, రాజశేఖర్ పాల్గొన్నారు.

# పిట్ట గోడ ఎక్కిన మస్త్ మస్త్ జవానీ




మరోవైపు అనన్యకు యూత్ లో ఉన్న క్రేజ్ దృష్ట్యా పాపులర్ బ్రాండ్స్ తన వెంట క్యూ కడుతున్నాయి. ఇప్పటికే పలు బ్రాండ్స్ కి అనన్య ప్రచారం చేస్తోంది. అందానికి అందం ప్రతిభతో యువతరం హృదయాలను గెలుచుకున్న బ్యూటీ అనన్య పాండే. బాలీవుడ్ లో నటవారసురాలిగా ఆరంగేట్రం చేసినా ఒక్కో సినిమాతో నటిగా పరిణతి చెందుతూ ఇప్పుడు సౌత్ లోను ఫాలోవర్స్ ని సంపాదించుకుంది. దేవరకొండ సరసన పాన్ ఇండియన్ మూవీ ఫ్లాపైనా కానీ, అనన్యకు క్రేజ్ తగ్గలేదు. సౌత్ నుంచి ఈ బ్యూటీని మరిన్ని ఆఫర్లు వరించనున్నాయి.. కానీ దానికి కొంత సమయం పట్టొచ్చు. మరోవైపు అనన్యకు యూత్ లో ఉన్న క్రేజ్ దృష్ట్యా పాపులర్ బ్రాండ్స్ తన వెంట క్యూ కడుతున్నాయి. ఇప్పటికే పలు బ్రాండ్స్ కి అనన్య ప్రచారం చేస్తోంది. ఏడాది ప్రచారానికి కోటి పైగా అందుకుంటోందని సమాచారం. ఇప్పుడు అలాంటి ఒక బ్రాండ్ ప్రచారంలో భాగంగా పిట్టగోడ ఎక్కి ఫోజులిచ్చింది. టైట్ ట్రాక్ ధరించి పిట్టగోడపై ఈ సన్నజాజి ఇచ్చిన ఫోజ్ ఇప్పుడు ఇంటర్నెట్ లో గుబులు రేపుతోంది. అనన్య ఫ్యాన్స్ ఈ ఫోటోగ్రాఫ్ ని వైరల్ గా షేర్ చేస్తున్నారు. అయ్యేదెప్పుడు బాస్! బ్రింజాల్ ట్రాక్ లో అనన్య ఒంపు సొంపులు ఒక రేంజులో ఎలివేట్ అయ్యాయంటే బోయ్స్ కితాబిచ్చేస్తున్నారు. ఇక కెరీర్ మ్యాటర్ కి వస్తే.. ఇటీవలే విడుదలైన కేసరి చాప్టర్ 2లో అనన్య పాండే నటనకు మంచి పేరొచ్చింది. బ్రిటీషర్ల పాలనలో జలియన్ వాలాబాగ్ దురంతం అనంతరం జరిగిన కోర్ట్ రూమ్ సన్నివేశాల్ని ఈ సినిమాలో అద్భుతంగా చూపించారని ప్రశంసలు కురుస్తున్నాయి. కాంగ్రెస్ నాయకుడు శశిథరూర్ ఈ సినిమాని వీక్షించి ఇప్పుడు రివ్యూ ఇవ్వడం ఆసక్తి ని కలిగిస్తోంది. అక్షయ్ కుమార్ ఈ చిత్రంలో ప్రధాన పాత్రను పోషించారు.

# థై స్లిట్ గౌనులో నటి -క్లూజివ్ భంగిమ



మంచు కాంపౌండ్ సినిమా మోసగాడులో నటించింది రూహీ సింగ్. బాలీవుడ్ టు టాలీవుడ్ ఈ భామ కాంటాక్ట్స్ ని మెయింటెయిన్ చేస్తోంది. మంచు కాంపౌండ్ సినిమా మోసగాడులో నటించింది రూహీ సింగ్. బాలీవుడ్ టు టాలీవుడ్ ఈ భామ కాంటాక్ట్స్ ని మెయింటెయిన్ చేస్తోంది. కానీ రూహీ మోడలింగ్ లో రాణించినంతగా సినిమాలతో రాణించలేదన్నది వాస్తవం. కింగ్ ఫిషర్ క్యాలెండర్ గర్ల్ గా ఫోటోషూట్లతో పాపులరైన రూహీ, ఆ తర్వాత బాలీవుడ్ లో మాధుర్ భండార్కర్ అటుపై వరస చిత్రాల్లో నటించింది. కానీ ఏవీ ఆశించిన సక్సెస్ ని ఇవ్వలేదు. .అయ్యేదెప్పుడు బాస్! చాలా కాలం తర్వాత టాలీవుడ్ లో మోసగాడు చిత్రంతో అడుగుపెట్టింది. రూహీ ఇప్పటికీ హిందీ, తెలుగు చిత్రాల్లో నటించాలని కలలు కంటోంది. కానీ ఆశించిన అవకాశాలేవీ వరించలేదు. రూహీ వెబ్ సిరీస్ లు, మ్యూజిక్ ఆల్బమ్స్ లోను నటించింది. కానీ ఇటీవల ఈ అవకాశాలు కూడా లేవు. ప్రస్తుతానికి మోడలింగ్ అసైన్ మెంట్స్ తో కాలం నెట్టుకొస్తున్న ఈ బ్యూటీ ఇన్ స్టా అభిమానులకు నిరంతర ట్రీట్ ని కొనసాగిస్తోంది. తాజాగా రూహీ రెడ్ హాలి లుక్ ఇంటర్నెట్‌లో వైరల్ గా మారింది. థై స్లిట్ ఫ్రాక్ లో రూహీ రకరకాల భంగిమల్లో చెలరేగిపోయింది. తాజా ఫోటోషూట్ లో ఎక్స్ క్లూజివ్ థై స్లిట్ ఎలివేషన్ కి చెందిన ఫోటోగ్రాఫ్ ఇప్పుడు ఇంటర్నెట్‌లో వైరల్ గా మారింది. అందాల రూహీ ఈ భంగిమలో చాలా హాలి గా, స్పెషల్ గా ఉందంటూ అభిమానులు ప్రశంసిస్తున్నారు. రూహీ 2023లో సోషల్ కరెన్సీ అనే వెబ్ సిరీస్ లో నటించింది. ఆ తర్వాత కొత్త ప్రాజెక్ట్ గురించిన ఎలాంటి సమాచారం రాలేదు.

# కథ విన్నప్పుడే ఆ విషయం ఫిక్సయ్యా



అయితే హిట్3 సినిమా మొదటి సీన్ నుంచి వయొలెన్స్ గా ఉండదని, అవసరమైన చోట మాత్రమే ఇందులో యాక్షన్ ఉంటుందని, కెజిఎఫ్ సినిమాలకు హిట్3 సినిమాకు చాలా తేడా ఉందని చెప్పింది. కెజిఎఫ్ ఫ్రాంచైజ్ సినిమాలతో పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు తెచ్చుకుంది హీరోయిన్ శ్రీనిధి శెట్టి. కెజిఎఫ్1, కెజిఎఫ్2 సినిమాలతో మంచి ఫాలోయింగ్ సంపాదించిన శ్రీనిధి ఇప్పుడు టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇస్తోంది. నేచురల్ స్టార్ నాని హీరోగా శైలేష్ కొలను దర్శకత్వంలో తెరకెక్కిన హిట్: ది థర్డ్ కేస్ సినిమాలో శ్రీనిధి హీరోయిన్ గా నటిస్తోంది. ఈ సినిమా మే 1న ప్రేక్షకుల ముందుకు రానున్న నేపథ్యంలో శ్రీనిధి మీడియాతో మాట్లాడి పలు విషయాలను షేర్ చేసుకుంది. .అయ్యేదెప్పుడు బాస్! కెజిఎఫ్, కెజిఎఫ్2, ఇప్పుడు హిట్3 మూడూ సినిమాలూ హింసతో కూడుకున్నవేనని, కానీ తాను మాత్రం చాలా సాఫ్ట్ అని, వయొలెన్స్ ను తాను వద్దనుకున్నా, వయొలెన్స్ తనను వద్దనుకోవడం లేదని, అయితే హిట్3 సినిమా మొదటి సీన్ నుంచి వయొలెన్స్ గా ఉండదని, అవసరమైన చోట మాత్రమే ఇందులో యాక్షన్ ఉంటుందని, కెజిఎఫ్ సినిమాలకు హిట్3 సినిమాకు చాలా తేడా ఉందని చెప్పింది. ఈ సినిమా కథ విన్నప్పుడే యాక్షన్ సినిమా అని అర్థమైందని, అప్పుడే ఈ సినిమాకు ఏ సర్టిఫికేట్ వస్తుందని అర్థమైందని, ఈ విషయంలో నానితో ఏ సర్టిఫికేట్ మూవీ చేయడానికి నీకు 16 ఏళ్లు పట్టింది కానీ నేను నాలుగో సినిమాతోనే ఈ ఫీట్ ను సాధించానని చెప్తుంటానని శ్రీనిధి తెలిపింది.




# చీరలో అయేషా అందం..



ఈ స్టిల్ మామూలుగా లేదు ఈ ఏడాది శ్రీవిష్ణు హీరోగా వచ్చిన ఓం భీమ్ బుష్ మూవీలో ఓ కీలక పాత్రలో అయేషా ఖాన్ నటించింది. ఇప్పుడు టాలీవుడ్ లో గట్టిగా వినిపిస్తోన్న పేరు అయేషా ఖాన్. ఒక్క ఐటెం సాంగ్ తో టాలీవుడ్ లో విపరీతమైన క్రేజ్ ని ఈ బ్యూటీ సొంతం చేసుకుంది. మోడల్ గా, సోషల్ మీడియా ఇన్ ఫ్ల్యూన్సర్ గా కెరియర్ స్టార్ట్ చేసిన అయేషా ఖాన్ హిందీలో ఓ ఆల్బం సాంగ్ లో నటించింది. ముఖచిత్రం మూవీతో టాలీవుడ్ లోకి హీరోయిన్ గా అడుగుపెట్టింది. ఈ ఏడాది శ్రీవిష్ణు హీరోగా వచ్చిన ఓం భీమ్ బుష్ మూవీలో ఓ కీలక పాత్రలో అయేషా ఖాన్ నటించింది. ఈ పాత్రకి మంచి గుర్తింపు వచ్చింది. విశ్వక్ సేన్ గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి మూవీలో ఐటెం సాంగ్ తో ఒక్కసారిగా అయేషా ఖాన్ అందరి కళ్ళు తనవైపు తిరిగేలా చేసుకుంది. ఆ సాంగ్ లో ప్రస్తుతం సోషల్ లో విపరీతంగా ట్రెండింగ్ అవుతోంది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com